జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి మంగళవారం 26 మే 2026 సంపుటి : 16 సంచిక : 301 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


# ఏకోపార్క్ పేరుతో చెత్త కుప్ప తీసుకువస్తే ఏమాత్రం సహించేది లేదు

- డంపింగ్ యార్డ్ వద్దు..పరిశ్రమలు ముద్దు
- కెసిఆర్ హయాంలో బతుకు దెరువు
- రేవంత్ హయాంలో బతుకు కరువు
- డంపింగ్ యార్డ్ కాదు యువతకు ఉద్యోగాలు కావాలి.
- బిఆర్ఎస్ ఉద్యోగాల కోసం కేటాయిస్తే...! కాంగ్రెస్ డంపింగ్ యార్డ్ కు కేటాయింపుల..!
- అధికారులు డంపింగ్ యార్డ్ పై స్పష్టత ఇవ్వాలి.
- హామీ రాని పక్షంలో రైతాంగ పోరాటంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.





**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి)**

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం భూములు సేకరిస్తే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ పేరుతో అటు రైతులను ఇటు నిరుద్యోగులను రోడ్డున పడేస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ప్రభుత్వంపై గరమయ్యారు. డంపింగ్ యార్డ్ వద్దు.. పరిశ్రమలు ముద్దు.. అని నినాదంతో సోమవారం బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భూముల వద్ద కలియ తిరిగి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ ఏర్పాటు పట్ల పత్రికల్లో వస్తున్న కథనాలపై అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నాలుగు రోజుల్లో జిల్లా అధికార యంత్రాంగం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతాంగ పోరాట ఉద్యమంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమీపంలోని పవిత్ర జహంగీర్ పీర్ దర్గా ఉందని డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో అక్కడి పవిత్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. రైతులకు ఎదురు తిరిగి నిలిచిన చరిత్ర ఏ ప్రభుత్వానికి లేదని, ఏకోపార్క్ పేరుతో చెత్త కుప్పం తీసుకువస్తే ఏమాత్రం సహించేది లేదని అన్నారు. ఉద్యోగాలు వస్తాయని పిల్లల జీవితాలు బాగుపడతాయని భూములు ఇస్తే డంపింగ్ యార్డ్ తో యువతకు ఏం సమాధానం చెప్తారో చెప్పాలన్నారు. 10 గుంటల భూమి అమ్ముకొని రైతులు తమ పిల్లల పెళ్లిళ్లు చేస్తామన్న ధైర్యంతో రైతులు ఉండేవారని, నాడు ఆ పరిస్థితి లేక రైతులంతా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఏ ఒక్కరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. డంపింగ్ భూతాన్ని తరిమికొట్టేంతవరకు నిరంతరం పోరాటం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బాబు రాజ్ నాయక్, ప్రతాపరెడ్డి, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు ప్రజాప్రతినిధులు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కంటే

# ఎక్కువగా చెల్లించేందుకు చర్యలు

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ "సులోచన కృష్ణారెడ్డి"**

**294 మంది రైతుల నుండి 30 వేల బస్తాల ధాన్యం సేకరణ**

**షాద్ నగర్ మార్కెట్ యార్డులో రైతులకు పూర్తిగా అండగా నిలిచిన పాలకవర్గం**

**అకాల వర్షాలకు మార్కెట్లో స్థితిగతులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**నందిగామ, మే 25(ప్రజాజ్యోతి):**

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసే విధంగా పూర్తిస్థాయిలో పాలకవర్గం చర్యలు తీసుకోవడం జరిగిందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర డైరెక్టర్లు స్పష్టం చేశారు. సోమవారం మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు మార్కెట్ యార్డును ప్రత్యేకంగా పరిశీలించారు.

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి, షాద్ నగర్ మార్కెట్ యార్డునకు నేడు 294 మంది రైతులు దాదాపు 30,000 ధాన్యము బస్తాలను మార్కెట్ యార్డునకు తీసుకురావడం జరిగినదనని వారు తెలియజేశారు. అకాల వర్షము కారణముగా మార్కెట్ యార్డునకు వచ్చిన ధాన్యము పాక్షికముగా తడిచిపోవడం వల్ల ఇట్టి తడిచిపోయిన ధాన్యమును కొనుగోలు దారులు కొనక పోవడంతో పాలకవర్గము ఇట్టి విషయమును తెలుసుకొని రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యముతో పాలకవర్గం మార్కెట్ యార్డులో పర్యటించి దీనిపై ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నట్లు మీడియాకు ప్రకటించారు. పాలక కమిటీ సభ్యులు టి.కరుణాకర్, ఎల్. భరత్, టి. సందీప్, టి.నవీన్ కుమార్ మార్కెట్ కమిటి సెక్రటరి ఎన్.శ్రీనివాస్ తదితర బృందం కమీషన్ ఏజెంట్లతో మరియు కొనుగోలు దారులతో సమావేశమును ఏర్పాటు చేసి మార్కెట్ యార్డులో పాక్షికముగా తడిచిపోయిన ధాన్యమును పూర్తిగా ప్రభుత్వ మద్దతు ధర కంటే అధికముగా అనగా పచ్చి ధాన్యమునకు రూ . 2400 మరియు ధాన్యము తడవకుండా తేమ తక్కువగా వున్న ధాన్యమునకు రూ.2600 లకు రైతులకు చెల్లించుటకు గాను నిర్ణయించి కొనుగోలుదారులచే కొనుగోళ్ళను పూర్తి చేయించడం జరిగినదనీ



వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొందూరు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్, మహబూబ్ తదితరులు ఉన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో చిన్న కష్టం కూడా రానివ్వమని వచ్చిన ఎదుర్కొనే సత్తా ప్రభుత్వానికి ఉందని తెలిపారు. రైతులను ఉసిగొలిపి రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతుల కష్టాలు తమకు తెలుసని రైతులను పూర్తిగా ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, షాద్ నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రైతులకు బాసటగా నిలుస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశములో వ్యాపారస్థులు, కమీషన్ దారులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.


అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం

మీ KYCని అప్-టు-డేట్ ఉంచండి



ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,

పత్రం/ఆన్‌లైన్ బ్యాకింగ్/మొబైల్ బ్యాకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెంట్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.

ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,

కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిస్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.

ఆర్‌బిఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్-టు-డేట్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు సందర్శించండి, https://rbikehtahai.rbi.org.in/KYC

అధికారక వాట్సాప్ నంబర్లు 99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది

భారతీయ రిజర్వ్ బ్యాంక్

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

## యాదమ్మ నగర్ బస్తీ అమ్మవారి గుడికి కుళాయి సదుపాయం కల్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి బస్తీవాసుల కృతజ్ఞతలు



**అల్వాల్, మే 25 (ప్రజాజ్యోతి):** యాదమ్మ నగర్ బస్తీలోని అమ్మవారి దేవాలయానికి తాగునీటి కుళాయి సదుపాయం కల్పించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి బస్తీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజులుగా దేవాలయానికి నీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, స్థానిక ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకుని కుళాయి ఏర్పాటు చేయించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. దేవాలయానికి నీటి సదుపాయం కల్పించడం వల్ల భక్తులకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి వెంటనే స్పందిస్తున్న ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, వెంకటస్వామి, బోయ రాము, సుధాకర్, చంద్రశేఖర్, అర్జున్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు విజయశేఖర్, ప్రభాకర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణికి 101 ఫిర్యాదులు






**రంగారెడ్డి జిల్లా,మే 25 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 101 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--37, ఇతర శాఖలు -64 , మొత్తం దరఖస్తులు 101 అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మండలి జనరల్ మేనేజర్ సంతోష్ ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్

- నాచారంలో నీటి సమస్యలను పరిష్కరించాలని వినతి



**ఉప్ప ల్, మే25, ప్రజాజ్యోతి :** నాచారం డివిజన్ జలమండలి సమస్యలపై సోమవారం ప్రజావాణిలో జిఎం సంతోష్ కుమార్ తో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రధానంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో మంచినీటి పైప్లైన్ల విషయమై కార్పోరేటర్ స్పెషల్ బడ్జెట్లో మంజూరైన 20 లక్షల రూపాయలు ఇప్పటికీ టెండర్లు కాకపోవడంపై ఆరా తీశారు.తక్షణమే 20 లక్షల రూపాయలు టెండర్ అయ్యేలా చూడాలని లేనిపక్షంలో ప్రత్యేకంగా శాంక్షన్ తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే భవాని నగర్ వీధి నెంబర్ ఐదు లో మిగిలిన డ్రైనేజీ పైప్లైన్లు తక్షణమే వేయించాలని దీనివల్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆగాయని తెలియజేయడమైనది.సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ పక్కనే ఉన్న డీజిఎంవేణుగోపాల్ తో మాట్లాడి తొందర్లోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సంఘం యాదగిరి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు

## హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి:

- కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్




**శేరిలింగంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో సీఎంసీ మియాపూర్ సర్కిల్ డీసీ శశిరేఖ కి ప్రజావాణిలో భాగంగా,వివిధ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది,హుడా కాలనీ లోనీ మల్లయ్య కుంటను అభివృద్ధి చేయాలి అని విద్యా వాణి హై స్కూల్ ప్రక్కన ఉన్న స్థలం పార్క్ గా అభివృద్ధి చేయాలి అని, హుడా కాలనీ వాటర్ సంప్ ప్రాంతంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని,సంబంధిత అధికారులు వెంటనే పర్యవేక్షించి, సమస్యలను పరిష్కరించాలి అని డీసీ ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరసింహ యాదవ్, డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారి పవన్ కుమార్, బీజేపీ నాయకులు విజయ్,హరీష్ ఇతరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి

- శ్రీ నల్ల పోచమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి
- శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ గా రాచమల్ల బిక్షపతి గౌడ్, సభ్యులు గా కవలి పండు, ఎం. రమేష్, పేరుమండ్ల నర్సింగ్ రావు, నోముల బాబు రావు, మెట్టు వినోద కి శుభాకాంక్షలు తెలియజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి..ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేఖర్ గౌడ్, తూము సంతోష్ పటేల్, సునీల్ యాదవ్, గాజుల మహేష్ గౌడ్, సప్పిడి భాస్కర్, సత్యనారాయణ, గజానంద్ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం చెల్లించాలి

- మండల అధ్యక్షురాలు కవిత
- డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగింపు



**చేవెళ్ల, మే 25(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం వివోఏల సమస్యలు పరిష్కరించి కనీస వేతనాలు చెల్లించాలని మండల అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల మండల కేంద్రంలోని మండల మహిళా కార్యాలయం ఎదుట కొనసాగుతున్న వీవోఏల సమ్మె సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న వీవోఏలను ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వీవోఏలు 30కి పైగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందడం లేదన్నారు. మహిళా సంఘాల లైవ్ మీటింగ్‌లు నిర్వహించడం, గ్రామ సంఘ సమావేశాలు, వీవోఎస్ఎస్జీ అకౌంటింగ్ యాప్, సెర్ప్ ప్రొఫైల్ యాప్, లోకాస్‌లో లావాదేవీల నమోదు, బ్యాంక్ లింకేజీ లక్ష్యాల సాధన, వ్యాపార రుణాల మంజూరు, సంఘాల ఆన్‌లైన్ ఎంట్రీలు, ఎంఎస్ఎంఈలో ఉద్యమ్ ఆధార్ నమోదు వంటి అనేక పనులు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఉల్లాస్, అమ్మకు అక్షరమాల, ఇందిరమ్మ చీరల పంపిణీ, శ్రీనిధి రుణాలు, ఎన్‌పీఏ సంఘాల అప్పుల వసూళ్లు, మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడం, విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించడం, మంత్రుల సమావేశాలకు జన సమీకరణ వంటి బాధ్యతలు కూడా వీవోఏలే నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇన్ని బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని, సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సలహాదారుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రమీల, కోశాధికారి రావుల జ్యోతి, వీవోఏలు శంకర్, స్వప్న, సుమలత, మంజుల, సుజాత, అమృత, ఎస్.లలిత, డి.లలిత, అస్రాబేగం, మాధవి, జంగయ్య, రాములు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది

- సేంద్రీయ పద్దతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి
- 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రక్రియలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయంలో మహిళా వారోత్సవాలు
- పోషకాహార మేళలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ కిరణ్మయి





**రంగారెడ్డి జిల్లా,మే 25 (ప్రజా జ్యోతి) :**పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను జిల్లా కలెక్టర్ రుచి చూశారు. మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ది దారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లుకు సంబందించిన ఆహార పదార్దాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమర్ధవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా సోమవారం నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్దతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు.

అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ..మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డి,డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జిఎం ఇండస్ట్రియల్స్ శ్రీలక్ష్మి, ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతి కుమారి, 7 ప్రాజెక్టు ల సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మరియు డిడబ్ల్యుఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సైబరాబాద్ నగర ముఖాముఖి ప్రజా సమస్యల పరిష్కారం






**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ నగర పాలక సంస్థ ప్రతి వారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'సోమవారం ప్రజావాణి' ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా.. వివిధ పౌర వసతులు, ప్రజా సేవల సమస్యలకు సంబంధించి పౌరుల నుండి మొత్తం 80 ఫిర్యాదులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా సమీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పౌరులు నేరుగా సంబంధిత విభాగాల అధిపతులను కలిసి.. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుధ్యం, రెవెన్యూ, విజిలెన్స్ మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఇబ్బందులను వారికి వివరించారు.సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం,నిరంతర పర్యవేక్షణను నిర్ధారించడానికి ప్రజల నుండి స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఒక ప్రత్యేక ట్రాకింగ్ ఐడీ కేటాయించి నమోదు చేయడం జరిగింది. సమస్యల పురోగతిని పౌరులు నిరంతరం తెలుసుకునేలా వారికి రశీదు ట్రాకింగ్ సదుపాయాలను కూడా కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా పెండింగ్ సమస్యల పరిష్కారానికై అన్ని విభాగాలకు,క్షేత్రస్థాయి అధికారులకు క్రింది విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.పౌరుల ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో విభాగాల మధ్య సమన్వయాన్ని మరియు ఫాలో-అప్ పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలి.పెండింగ్ లో ఉన్న సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలి.క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు చేపడుతూ, ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించేలా పనిచేయాలి.ఫిర్యాదుల సమర్థవంతమైన పరిష్కారం, నిరంతర ఫాలో-అప్ మరియు పౌరుల సంతృప్తిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేయడమైనది. సైబరాబాద్ వ్యాప్తంగా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను,అధికారుల స్పందనను మరింత మెరుగుపరిచేందుకు క్రమం తప్పకుండా ప్రగతి సమీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.పౌరులతో నేరుగా మమేకమవడానికి 'సోమవారం ప్రజావాణి' ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. ఇది ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి దోహదపడటమే కాకుండా పారదర్శక, జవాబుదారీ,ప్రజా పక్షపాత పాలనకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణికి 101 ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా,మే 25 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 101 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--37, ఇతర శాఖలు -64 , మొత్తం దరఖస్తులు 101 అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణకు కట్టుబడి ఉంది

**– టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** దేవాలయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా రాచమల్ల బిక్షపతి గౌడ్, కమిటీ సభ్యులుగా కావాలి పాండు, ఎం. రమేష్, మెట్టు వినోద్, పి. నర్సింగ్ రావు, నోముల బాబురావులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన బండి రమేష్ గతంలో చిన్న గుడిగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామంలోని ప్రతి కుటుంబంపై ఉండి అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఆలయ కమిటీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆలయం అనేది కేవలం పూజలు జరిగే స్థలం మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ఆలయ కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన మీరు అందరూ గ్రామ ప్రజలను కలుపుకొని ఆలయ గౌరవాన్ని మరింత పెంచాలని సూచించారు. భక్తి భావంతో, సేవా దృక్పథంతో పనిచేస్తూ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, అలాంటి పార్టీకి ప్రతి ఒక్కరూ బలంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గాలి బాలాజీ, కోపిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు తూము సంతోష్, రాచమల్ల శేఖర్ గౌడ్ తదితరులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం

**– కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడింది**

**– అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది**

**– బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలు మంచినీరు అందిస్తాం**

**– బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**







**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, బాలానగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, ఎస్టీపి ప్లాంట్లు, నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్ లు, పార్కులు, ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలానగర్ ఫ్లైఓవర్, కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని, దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి అన్నది కేటీఆర్ ప్రజలకు వివరించారు. అలాగే గతంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని, భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో, ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు. ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు, మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయవాది ఖాజా మొహిజుద్దీన్ హత్యకు నిరసనగా న్యాయవాదులు విధుల బహిష్కరణ.

**– న్యాయం వైపు వాదించే న్యాయవాదులకు రక్షణ కరువు.**

**– భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలి.**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 25 (ప్రజాజ్యోతి):** న్యాయవాది ఖాజా మొహిజుద్దీన్ హత్యకు నిరసనగా హయత్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె లింగం గౌడ్ సారథ్యంలో సోమవారం హయత్ నగర్ కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి భారీగా కోర్టు ఆవరణ ముందు చేరుకొని న్యాయవాది ఖాజా మొహిజుద్దీన్ హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నినదీస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, న్యాయవాది ఏ. రామ్మోహన్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ కరువైందని, న్యాయం వైపు వాదించే న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, ఖాజా మొహిజుద్దీన్ హత్యపై పోలీసు శాఖ వారు వేగంగా దర్యాప్తు చేపట్టి హంతకులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అండర్ ట్రయల్ గా ఉంచి విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ దుబాయ్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ శివకుమార్, ఈసీ మెంబర్స్ సతీష్ రాజా, మాధురి, న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్రిక్తత

**– రైతుల ఆందోళనకు మద్దతు తెలిపిన బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి**



**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదన తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది. దీనిని ఏర్పాటు చేయకూడదని గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ వస్తే ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమవుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని, రైతులకు తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .పరిశ్రమలు వస్తే యువతకు ఉద్యోగాలు లభిస్తాయని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశించి రైతులు తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చారు. కానీ, ఇప్పుడు అదే భూముల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం దురదృష్టకరం” అని విమర్శించారు. సిద్దాపూర్ గ్రామస్తుల్లో నెలకొన్న భయాందోళనలను తాను స్వయంగా గమనించానని, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇచ్చిన భూముల్లో కాలుష్యాన్ని తెస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. “ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గ్రామంలో డంపింగ్ యార్డును అనుమతించేది లేదు” అని రైతులు స్పష్టం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ?ఈ సమస్యపై ఇప్పటికే స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణతో చర్చించానని ఆమె ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే, ఈ అంశంపై పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, నల్లవోలు ప్రతాప్ రెడ్డి, కుడుముల బాల్ రాజ్, కిట్టు యాదవ్, శ్రీధర్ చారి, కొండల్ చారి, క్యామ మహేష్, మంగ విజయ్, నర్సింహ్మా, వెంకటేష్, నరేందర్ రెడ్డి, జైపాల్ కాంత రెడ్డి, నవీన్, నార్య నాయక్, గోవర్ధన్ రెడ్డి, వంశీ చారి, వేణు మహేందర్, భరత్, అక్బర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఖ

## బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని కలిసిన పార్టీ నాయకులు

**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి :** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బషీరాబాద్ మాజీ, ఉప సర్పంచ్ రజాక్, కాద్గిర మాజీ, ఎంపీటీసీ నాగేంద్రయ్య, పలువురి నాయకులతో కలిసి మాజీ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివకుమార్, ప్రశాంత్, మహేష్, తదితరులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి ఓ ఎస్ డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, మే 25, ప్రజా జ్యోతి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ ఎస్ డి గా విధులు నిర్వహిస్తున్న వేముల శ్రీనివాసులు ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ఎల్ ఓ సి లు, సీఎంఆర్ఎఫ్ తదితర అంశాలపై చర్చించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**– ముడిమ్యాలలో జనుము విత్తనాల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే**




**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పష్టం చేశారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలోని పిఎసిఎస్ సొసైటీలో రైతులకు జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గం చేవెళ్ల అని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జనుము విత్తనాల పూర్తి ధర క్వింటాలుకు రూ.15,550 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. దీంతో రైతులు రూ.7,775 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 40 కేజీల జనుము విత్తనాల బ్యాగ్‌కు రైతులు రూ.3,110 చెల్లించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, బల్వంత్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, డైరెక్టర్ నరేందర్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, లీడ్ ఇండియా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గౌడి చర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ జంగారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, సర్పంచులు రామచంద్రయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్స్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ నిరసన




**మల్కాజిగిరి, మే 25: (ప్రజా జ్యోతి) :** పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్స్ వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే, సీనియర్ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, ప్రజా నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయని తెలిపారు. దీనివల్ల మధ్యతరగతి, పేద ప్రజల జీవనం మరింత భారంగా మారిందన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ యూనివర్సిటీకి సీఐఐ ఈహెచ్ఎస్ గోల్డ్ అవార్డు




**హైదరాబాద్, మే 25 (ప్రజా జ్యోతి) :** కేఎల్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీకి కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ఈహెచ్ఎస్ ఎక్సలెన్స్ అవార్డ్స్–2025లో ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డు లభించిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణం, ఆరోగ్యం, భద్రత రంగాల్లో ఉత్తమ ప్రమాణాల అమలుకు యూనివర్సిటీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రీన్ క్యాంపస్, ఇంధన సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సీఐఐ ఈహెచ్ఎస్ ఎక్సలెన్స్ అవార్డ్స్–25 చైర్మన్, టయోటా కిర్లోస్కర్ మోటార్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్ సుదీప్ దాల్వీ చేతుల మీదుగా, ఇసుజు మోటార్స్ ఇండియా ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్ సమక్షంలో న్యూ ఢిల్లీలో ఈ పురస్కారం యూనివర్సిటీ తరఫున ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అవార్డును స్వీకరించారని తెలిపారు.

## కొమ్మిరి శెట్టి సాయిబాబా వారి 25వ వివాహ వార్షికోత్సవ మహోత్సవంలో భేరి



**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నాయకుడు డివిజన్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన బీద మధ్యతరగతి కుటుంబాలకు కొమర శెట్టి సాయిబాబా ట్రస్టు ద్వారా సంత డబ్బు తో పేద విద్యార్థులకు ఉన్నత చదువులకై పేదవారు వైద్యం కొరకు సొంత డబ్బులతో వైద్యం చేయించినారు కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులు డబ్బులు అందించిన గొప్ప దాత సేవలందించిన గొప్ప నాయకుడుగచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సుష్మ జై త్రి గ్రాండ్ కన్వెన్షన్ శంషాబాద్ లో ఘనంగా 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వారికి హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ సాయిబాబా దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో సంతోషంగా ఉండి మునుముందు మరెన్నో మంచి పదవులు అందుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటు సాయిబాబా అన్నగారికి హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కొమిరిశెట్టి కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు,జయరాం నాయక్, చంద్రశేఖర్ నాయక్, రాజు గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్,రాజేష్ పద్మశాలి నేత, బీసీ సంఘ నాయకులు కుమారి శెట్టి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ లెక్కను తేల్చాలి: అనిల్ కుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** రాహుల్ గాంధీ పార్లమెంట్ లో చేసిన ప్రసంగం అనంతరం దేశంలో ఆలస్యంగానైనా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఎన్నుమారేటర్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించి వివరాలను అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.పట్టికలో బీసీ సామాజికవర్గం వివరాలు సేకరించకపోవడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దేశంలో బీసి కులాల లెక్కలు జనాభా లెక్కలతో పాటు సేకరించి బీసీ రిజర్వేషన్ అమలు కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దేశానికే దిక్సూచిగా మారిందని చెప్పారు.బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టితే కాంగ్రెస్ పార్టీ తో పాటు కూటమిలో ఉన్న పార్టీలన్నీ మద్దతిస్తాం అని ప్రకటించిన విషయం గుర్తు చేసారు.నేడు చేపడుతున్న జనాభా లెక్కలు కేవలం కంటితుడుపు చర్యలే కానీ చిత్తశుద్ధి లేదని విమర్శించారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ జనాభా గణన చేసి కులాల వారీగా రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు.ం

## ప్రజావాణిలోని ఫిర్యాదులను పట్టించుకోని సిఎంసి అధికారులు




**శేరిలింగంపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** గత నాలుగు నెలల నుండి ప్రతి ప్రజావాణిలో మంజీరా రోడ్డులో కల్వర్టు నిర్మాణం చేయాలని ఫిర్యాదు చేయడం జరుగుతుంది కానీ ఇంతవరకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేరు గౌరవ సైబరాబాద్ కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది కానీ వారు కూడా ఎలాంటి చర్య తీసుకోలేరు ప్రస్తుత



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తలపెట్టిన 99 రోజులలో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామనడంలో చాలా హాశాహాస్పదం మంజీరా రోడ్డులో కల్వర్టు నిర్మాణం చేస్తామని తవ్వి వదిలేశారు నిత్యం వేల మంది తిరిగే రహదారిలో ఇలా తవ్వి వేయడం ఎంతవరకు సమంజసం ప్రస్తుత ప్రభుత్వం లో అధికారుల తీరు ఎలా ఉందో చూడండి ఇట్టి కల్వర్టు తొందరగా నిర్మించాలని సోమవారం కూడా ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డి మేడం కి ఫిర్యాదు చేయడం జరిగింది త్వరలో ఇటు కల్వర్టు నిర్మించాలి లేనియెడల అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశం చాలా ఉందని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

- ఆర్డీఓ పార్థసింహారెడ్డి
- ప్రజావాణిలో 10 ఆర్జీల స్వీకరణ



**చేవెళ్ల, మే 25 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనేది ప్రభుత్వ సంకల్పమని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 10 ఆర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అందులో విద్యుత్ శాఖకు సంబంధించిన ఒకటి, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఒకటి, రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆరు, పెన్షన్స్ విభాగానికి చెందిన రెండు ఆర్జీలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సమీక్షించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూచించారు.

## కిష్టాపూర్‌లో గ్రామ సంఘం భవనానికి శంకుస్థాపన

- రూ.10 లక్షల నిధులతో నిర్మాణం



**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నూతన గ్రామ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ పూర్ణచందర్, గ్రామ సెక్రటరీ నరేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రూ.10 లక్షల నిధులతో గ్రామ సంఘం భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామ సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు, సీసీలు మానయ్య, ప్రభాకర్, కరోబార్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారం

**ఉప్పల్, మే 25, ప్రజా జ్యోతి :** ఉప్పల్ వేంకటేశ్వర కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం,రూ.60 లక్షలతో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ సహకారంతో నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి,మాస్టర్ షెఫ్ సంతోష్ దాబా వద్ద ఉన్న ఉప్పల్ వేంకటేశ్వర కాలనీ వాసులు గత కొంతకాలంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షం వస్తే మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన, దోమల బెడద కాలనీ వాసులు ఈ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి కాలనీలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు,పరమేశ్వర్ రెడ్డి కృషి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులతో సమన్వయం చేసి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారు. వెంకటేశ్వర కాలనీ,సూర్యనగర్ కాలనీ లో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వెంటనే



ప్రారంభించారు,పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: "ప్రజా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కరించడమే మా బాధ్యత. వేంకటేశ్వర కాలనీ వాసుల డ్రైనేజీ బాధ చూశాను. రూ.60 లక్షలతో నాణ్యమైన కొత్త యు జి డి లైన్ వేస్తున్నాం. డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే సీసీ రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తాం. ఇకపై మురుగునీరు రోడ్డు మీదకు రాదు" అని



హామీ ఇచ్చారు. సమస్య పరిష్కరించిన పరమేశ్వర్ రెడ్డి కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపి, సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కల్లూరి వేణు నాయపు వెంకటేష్,కిషోర్ దేవిడ్ అయోధ్య,బిట్ల బాబు,సల్లా ప్రభాకర్ రెడ్డి ,కడప నర్సింగ్ ఫరాన్,పవన్,నవీన్,చెన్ రెడ్డి పాపి రెడ్డి, చంద్ర, మంగళ్, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# చిలుక నగర్ హరిహర క్షేత్రానికి 21లక్ష (ఇరవై ఒక్క లక్ష) విరాళం

- దేవాలయాల అభివృద్ధి, కాలనీ సంక్షేమం ప్రజాసేవ ముఖ్యం
- బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్

**ఉప్పల్, మే 25, ప్రజా జ్యోతి :** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ హరి హర క్షేత్రం చిలుకేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ రూ. 21 లక్షల విరాళాన్ని ప్రకటిచ్చారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి స్ఫూర్తితో ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చిలుకానగర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను అన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్,ఇప్పటికే చిలుక నగర్ ప్రాంతంలో సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా పోలీస్ ఔట్‌పోస్టింగ్ ఏర్పాటు చేయడం, మైసమ్మ ఆలయం ముందు కమన్ ఆర్చ్ నిర్మాణం చిలుక నగర్ బొడ్రాయి



అధ్యక్షునిగా బొడ్రాయి స్థాపన వంటి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా జల్లి మోహన్ మాట్లాడుతూ"మన ఊరి దేవాలయ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత. చిలుకానగర్ డివిజన్ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో



ముందుండి పనిచేస్తాను"అని పేర్కొన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి జల్లి మోహన్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ విరాళ ప్రకటనతో స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జల్లి మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పడాల వెంకటస్వామిని పరామర్శించిన ఎమ్మెల్యే యాదయ్య

- త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని ఆకాంక్ష



**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి ఇటీవల మోకాల నొప్పులతో చికిత్స పొందిన నేపథ్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయనను పరామర్శించారు. ముడిమ్యాల గ్రామంలోని వెంకటస్వామి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో దిగులు చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలు ఎంతో అవసరమని పేర్కొంటూ, త్వరగా కోలుకొని మళ్లీ ప్రజల్లో చురుకుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, ఆయన కుమారుడు మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఎల్లకొండ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గోనె శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** ముక్కోటి దేవతలు నివాసముండే గోవులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గోవులను భక్తితో పూజించి, గోవుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా బక్రీద్ పండుగ సందర్భంగా శాంతియుతంగా, సామరస్యంగా ఐక్యతతో పండుగ జరుపుకోవాలని సూచించారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి లో పోలీస్ సిబ్బంది గోవులను రక్షించడానికి శాయ శక్తుల కృషి చేయుచున్నారని తెలిపారు. మన ప్రాంతంలో గోవులను పోషించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటికి విశాలమైన ప్రదేశాలు లేవని, మంచినీటికి, గడ్డికి, పశుగ్రాసానికి ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. పట్టణ ప్రాంతంలో గోశాలలకు సరైన ప్రదేశాలు లేక ఇబ్బందులు ఉన్నాయని, పల్లె ప్రాంతంలో గోశాలలు నిర్మించి వాటిని సమరక్షించాలని పురేందర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కి, బాలానగర్ డిసిపి కి, కూకట్పల్లి ఏ సి పి కి, కూకట్ పల్లి సిఐ కి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, యశ్వంత్, లక్ష్మీనారాయణ, జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ



**తలకొండపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామనికి చెందిన కాలే సాలమ్మ గత కొన్ని రోజులుగా హార్ట్ ప్రాబ్లమ్ తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.వారికి వెంటనే హార్ట్ సర్జరీ చేయాలని డాక్టర్స్ తెలియజేశారు.వారి ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి వెంటనే స్పందించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో మాట్లాడి కాలే సాలమ్మ ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే సహకారంతో రూ.4 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం ఎల్ఓసిని రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి కృష్ణ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ బరతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## అమీర్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో ఏసీబీ వలలో రికార్డ్ అసిస్టెంట్



**హైదరాబాద్ మే 25 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్ అమీర్‌పేట్ మండలంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్ ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్.శివానంద్ మే 25న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో రూ.20 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.ఫిర్యాదుదారుడి తల్లి పెన్షన్ ప్రయోజనాల ఫైల్‌ను ఉన్నతాధికారులకు పంపించడం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయడం కోసం శివానంద్ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. ఫిర్యాదుదారుడి సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ సిటీ రేంజ్-2 అధికారులు రూ.20 వేల లంచం స్వీకరిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. లంచం మొత్తాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు..ప్రభుత్వ ఉద్యోగిగా తన విధులను దుర్వినియోగం చేసి అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించింది. కేసు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు..లంచం డిమాండ్ చేసిన ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ సూచించింది.

## తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీసీపీ







**తలకొండపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను మహేశ్వరం డీసీపీ కె.నారాయణ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసుల నమోదులు, పెండింగ్ కేసుల వివరాలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత,ప్రజలకు అందుతున్న సేవలు,ఫిర్యాదుల స్వీకరణ విధానంపై మరియు రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళల ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు.స్టేషన్ పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా క్రమశిక్షణతో సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏసీపీ ఎస్.జానకి రెడ్డి,తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి,ఎస్ఐ కె.శేఖర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనధికార వాహన లైట్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

. ఒక్కరోజులో 714 కేసులు నమోదు

. హైబీమ్, డాజ్లింగ్ లైట్లపై ప్రత్యేక డ్రైవ్

. మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

**బోయిన్ పల్లి,మే25.(ప్రజా జ్యోతి):** రాత్రి వేళల్లో రోడ్లపై ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న అనధికార వాహన లైట్లపై మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కమిషనరేట్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు, అదనపు డీసీపీ ట్రాఫిక్-1 సూచనల మేరకు ట్రాఫిక్ త్రిముల్గెర్రీ డివిజన్ పరిధిలో సోమవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హైబీమ్, డాజ్లింగ్ , సిఎంవిఆర్ నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన లైట్ల వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఇటువంటి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు తాత్కాలిక చూపు మందగింపుకు దారితీసి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని అధికారులు తెలిపారు.







**నమోదైన కేసులు**

. బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ -- 239 కేసులు

. త్రిముల్గెర్రీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ -- 233 కేసులు

. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ -- 242 కేసులు

. మొత్తం కేసులు : 714

**ప్రధాన ఉల్లంఘనలు**

. హైబీమ్ / అనధికార లైట్ల వినియోగం

. సరైన హెడ్‌లైట్లు లేకుండా వాహనాల నడపడం

. డాజ్లింగ్, మార్పులు చేసిన లైట్ల వినియోగం

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అనధికార వాహన లైట్లను వెంటనే తొలగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, సాఫీ ట్రాఫిక్ నిర్వహణ కోసం ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ త్రిముల్గెర్రీ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు.

# యూరియాకు ప్రత్యామ్నాయాలు

**- యూరియాపై రైతులకు ఆందోళన అవసరంలేదు, - పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**


**రంగారెడ్డి జిల్లా,మే 25 (ప్రజా జ్యోతి):** గత పది, పదిహేను సంవత్సరాల నుండి ఇతర ఎరువులతో పోలిస్తే యూరియా చౌకగా లభ్యమౌతున్నందువలన వివిధ పంటలలో యూరియా వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీని వలన దిగుబడులో పెద్ద మార్పు లేనప్పటికీ ఇతర ఆరోగ్య మరియు వాతావరణ సమస్యలకు అధిక యూరియా వాడకం ప్రధాన కారణమైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ యుద్ధ ప్రభావం వలన ఒకవేళ యూరియా సరఫరా తగ్గినట్లైతే దాని ప్రభావం పెద్దగా ఉండదని ఎందుకంటే రైతాంగానికి యూరియాకి ప్రత్యామ్నాయ మార్గాలు చాలా ఉన్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. యూరియా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొందరు దీనిపై చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా రైతులకు సలహా ఇచ్చారు. ఒకవేళ యూరియా సరఫరా రైతులు ఆశించినంత లభ్యం కానట్లైతే సుమారుగా అదే ధరలతో నానో యూరియా మార్కెట్లో కావలసినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. నానో యూరియా వాడకం వలన కూడా మొక్కలకు కావలసిన నత్రజని అందించటం వలన యూరియా వాడకం ద్వారా వచ్చే ఫలితాలే నానో యూరియా వలన వస్తాయని ఆయన తెలిపారు. అంతే కాకుండా భారత ప్రభుత్వంచే ధృవీకరించబడిన జీవన ఎరువులు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయని వాటిని కూడా యూరియాకి ప్రత్యామ్నాయంగా వాడవచ్చని ఆయన సలహా ఇచ్చారు. వీటితో పాటు పచ్చిరొట్ట విత్తనాలను రైతాంగం సేకరించి తొలకరి వర్షాలు రాగానే పొలాలలో చల్లి, విత్తిన 40 రొజులలో ఆయా పంటలను పొలంలో కలియదున్నినట్లైతే నేలలో సేంద్రియ కర్బనం పెరిగి నేల ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. వీటితోపాటు పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం కొంచెం తగ్గే అవకాశం ఉన్నందున బోరు, బావులు మరియు చెరువుల క్రింద వరికి బదులు పప్పుదినుసులు లేదా నూనెగింజల పంటలతో పాటు ఇతర మెట్టపంటలు వేసుకున్నట్లైతే వాటికి యూరియా వాడకం పెద్దగా అవసరం ఉండదని విశ్వవిద్యాలయ ఈ సందర్భంగా రైతులు యూరియాకు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని సలహా ఇచ్చారు. ఈ పరిస్థితులను ఒక సదవకాశంగా వాడుకుని పంట మార్పిడి వైపు రైతాంగం మొగ్గు చూపాలని తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.




## మాదాపూర్‌లో విద్యుత్ వైర్లపై ప్రమాదకరంగా మారిన చెట్టు కొమ్మలు

- తొలగించిన సంబంధిత అధికారులు... హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** మాదాపూర్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఈ సమస్యను బిఆర్ ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన టిజి ఎస్పి డిసిఎల్ సీఎండి జితీష్ పటేల్, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ హనుమంత్ రెడ్డి, ఏడిఈ మల్లేశం ఏఈ లు, ఇతర అధికారులు సంబంధిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ వైర్ల మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలను తక్షణమే తొలగించాలని అధికారులకు సీఎండి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొత్త పరికరాలను ప్రారంభించి, రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కరెంట్ షాక్ ప్రమాదాలు నివారించేందుకు రోడ్డుపక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గాలులు, వర్షాలు వచ్చే సమయంలో ప్రజలు విద్యుత్ వైర్ల క్రింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని అధికారులు హెచ్చరించారు. మాదాపూర్‌లో విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన టిజి ఎస్పి డిసిఎల్ సీఎండి జితీష్ పటేల్ కి రాయల కార్తీక్ అభినందనలు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్వయంగా పర్యటించి చర్యలు ప్రారంభించడంపై స్థానిక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.





## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

- అభివృద్ధి పనుల్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**యాచారం, మే 25 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో అభివృద్ధి పనుల్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల్ని ఆ నాయకులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే ప్రోత్సాహంతో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేలా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలను రాబోయే రోజుల్లో అర్హులంతా లబ్ధి పొందేలా నాయకులంతా సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. అర్హులందరికీ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులతో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ బాబురావు మృతి





**రెబ్బెన,(జర్నలిస్టు మిర్రర్):** రెబ్బెన పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దుర్గం బాబురావు(58) పులి కుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. తక్కలపల్లి చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించి తన ద్విచక్ర వాహనం తో ఇంటికి వెళుతుండగా వేగంగా వస్తున్న కారు ఢీకొన్నట్టు సమాచారం. సుమారు 100 మీటర్లు ద్విచక్ర వాహనాన్ని కారు ఈడ్చుకొని వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని స్థానికులు తెలిపారు. కైరిగుర ఉపరితల గనిలో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న సజ్జాలపు శ్రీనివాస్ డ్యూటీ కి వెళ్తున్న సమయంలో విధులకు ఆలస్యం అవుతుందని వేగంగా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. హెడ్ కానిస్టేబుల్ దుర్గం బాబురావు కు ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**తలకొండపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** తమ గ్రామాన్ని అన్ని అంగుళాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే తమ ముందున్న లక్ష్యమని గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. గ్రామంలోని 4వ వార్డులో గ్రామపంచాయతీ నిధుల నుండి అండర్ డ్రైనేజీ పనులను నాయకులు,పాలకవర్గంతో కలిసి సోమవారం గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై సోమవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...తమ గ్రామాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా ఒక్కో సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి చేస్తామని వారు కొనియాడారు. ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని దోమలు,ఈగలు రాకుండా చెప్పిన మాట ప్రకారం అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 4వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ తో పాటు,ఉపసర్పంచ్ అనిత విజయ్,సెక్రటరీ వజీత్,వార్డు సభ్యులు కొండమోని రాజశేఖర్,దుబ్బ మల్లేష్,శెట్టి రాజశేఖర్,జోల మంజుల, కోల శ్రీను,ఎంగీ వెంకటమ్మ రాజు,ముకురాల అశోక్ గౌడ్,కొమ్ము సురేష్,గ్రామ పెద్దలు గుంద్రాతి జంగయ్య,ముత్యాల, కళ్యాణ్కర్ లక్ష్మణరావు,దేశమోని ఇదమయ్యా, బక్కుల నారాయణ,గ్రామ యువకులు తదితరులున్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం.. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి

- కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి

- చేవెళ్లలో ఉమెన్స్ వీక్ సందర్భంగా వంటల పోటీలు





**చేవెళ్ల, మే 25(ప్రజా జ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉమెన్స్ వీక్‌ను పురస్కరించుకుని చేవెళ్లలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించేలా అందుబాటులో ఉన్న వివిధ ఆహార పదార్థాలు, ఆహార వైవిధ్యంపై అవగాహన కల్పించారు. చేవెళ్ల మూడో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి హాజరై మాట్లాడుతూ.. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇంట్లో తయారు చేసిన పోషకాహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం మహిళలు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్‌వాడీ టీచర్ అఫియా నూర్జహాన్, పిల్లల తల్లులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించనున్న వైఏసీ




**హైదరాబాద్ మే 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ పోలీస్ ఈగల్ టీంతో కలిసి పనిచేయబోతుంది. తెలంగాణ డిజిపి సివి ఆనంద్ ను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం రెండు రోజులు క్రితం కలిసి తమ సంస్థ నుంచి అవగాహన కల్పిస్తామని కోరగా వారు వెంటనే ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యను కలవాలని తెలిపారు. వారి ఆదేశాల మేరకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం కమాండ్ మానిటరింగ్ సెంటర్ లో సందీప్ శాండిల్యను కలిశారు. వారు డ్రగ్స్, ఎంజాయ్ నిర్మూలన కోసం పనిచేద్దామని ముందుకు రావడం అభినందనీయమన్నారు. మీ సంస్థ నుంచి మీరు చేసే డ్రగ్స్ ఢ గంజాయి అవగాహన కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ముందుగా సంస్థ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, కొమటి రమేష్ బాబు, గీతా రెడ్డి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- వడ్డీ లేని రుణాలు, ఇన్సూరెన్స్ సదుపాయాలు

- కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్





**చేవెళ్ల మే 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని చేవెళ్ల మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని స్నేహ మహిళా సొసైటీ భవనంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు సంఘాల్లోని ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళలకు అన్ని విధాలా లబ్ధి చేకూరే పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శోభ, ఆర్పీలు స్వరూప, జ్యోతి, ఎస్ఎల్ఎఫ్ లీడర్లు యు.చంద్రకళ, జాంగీర్‌బీ, చంద్రకళతో పాటు 70 మంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**తలకొండపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** మలిదశ తెలంగాణ ఉద్యమకారులు,సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడ్ కు ఇటీవల యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చెన్నైలోని భారతీయ విద్యా భవన్ లో మే17 ఆదివారం నాడు డాక్టరేట్ పురస్కారం పొందారు. ఈ సందర్భంగా ఆయిల్ సదానందం గౌడ్ కు తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుడు,సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు ని డాక్టరేట్ పురస్కారంతో గౌరవించడం మన ఊరికి మరియు కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సదానందం గౌడు ప్రభుత్వ హస్టల్లో ఉన్నత చదువులు చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఏ,ఎంఫిల్‌హెచ్‌ఐఎల్,బీఈడీ,ఎస్ఈటి ఫస్టు క్లాసులో పట్టా పొందారు. విద్యా రంగంలో గత 26ఏండ్లుగా కల్వకుర్తిలో లెక్చరర్ గా వారు చేసిన సేవలు,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి,సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,బురమోని వెంకటయ్య యాదవ్,అయిల్ వెంకట్రాములు గౌడ్,మేకల శ్రీనివాస్,శేఖర్ తదితరులు ఉన్నారు.

## తడిసిన ధాన్యానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

. రైతన్నలకు భరోసా ,. వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షులు జానకి

**బషీరాబాద్ మే 25 (ప్రజా జ్యోతి) :** తడిసిన ధాన్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి అన్నారు ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో వర్షం దంచి కొట్టింది. బషీరాబాద్ మండలం కాసింపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జానకి వరి ధాన్యాన్ని పరిశీలించారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే అండగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల నీటి పరిధాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడడం జరిగింది. తూకం చేసిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు పంపించాలని అక్కడ సిబ్బందికి తెలపడం జరిగింది. రైతులకు వెంటనే అకౌంట్లో డబ్బులు పడేటట్లు చూసి బాధ్యత మనదేనని సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి రైతులు తదితరులు ఉన్నారు.



## రాజకీయాలకు అతీతంగా జట్టు కడదాం

- దంపింగ్ యార్డ్ వస్తే అంతా ఆగమైతది
- అందరం ఒక్కటై సర్కారును అడుగుదాం
- మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ పిలుపు



**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ గ్రామ పరిసరాల్లో ప్రదిపాధిత దంపింగ్ యార్డ్‌ను అడ్డుకునేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సామరస్యపూర్వకంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విడివిడిగా ఉంటే పోరాటం బలహీనపడుతుందని, కలిసికట్టుగా ఉంటేనే విజయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. దంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే మన ప్రాంతాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. అందుకే ఈ ఉద్యమాన్ని గ్రామం స్థాయి నుండి మండలం స్థాయి వరకు తీసుకెళ్లి, అందరినీ భాగస్వాములను చెయ్యాలని తెలిపారు. మన గ్రామాల ముంగిట పొంచి ఉన్న ఈ ముప్పును తిప్పికొట్టడానికి కుల, మత, రాజకీయ విభేదాలను పక్కన పెట్టాలని, గ్రామ పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కదలిరావాలని అంబటి ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## సాయిబాబా కాలనీలో

## చిచ్చు.. ఈస్ట్--వెస్ట్ విభజన దిశగా అడుగులు

సంక్షేమ సంఘం ఎన్నికలతో ముదిరిన వర్గ పోరు

అభివృద్ధి పేరుతో రెండు భాగాలుగా విడిపోవాలనే డిమాండ్

కాలనీ సంక్షేమ సంఘం లో మహిళలకు అవకాశం కల్పించాలి

**ఉప్పల్, మే 25, ప్రజా జ్యోతి:** :గతంలో మూడు వెంచర్లను కలిపి సాయిబాబా కాలనీగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో ప్రస్తుతం విభజన చర్చలు వేడెక్కుతున్నాయి. షామీర్పేట, దుబ్బ, గిరి ఫ్యామిలీస్ కలిసి మూడు వెంచర్లను ఒకటిగా చేసి సాయిబాబా కాలనీగా అభివృద్ధి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అనంతరం కాలనీని పది రోడ్లుగా విభజించి రోడ్డు నెంబర్లు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టినట్లు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి కాలనీని ఈస్ట్ సాయిబాబా, వెస్ట్ సాయిబాబా పేర్లతో రెండు భాగాలుగా విభజించే పరిస్థితి ఏర్పడుతోందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ సంఘం ఎన్నికల తర్వాత మళ్లీ అందరూ కలిసే ఉంటారని, కానీ కాలనీ సంక్షేమ దృష్ట్యా రెండు భాగాలుగా విభజిస్తే అభివృద్ధి మరింత వేగంగా జరిగే అవకాశం ఉందని కొందరు అభిప్రాయ పడుతున్నారు.గతంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శుల మధ్య ఏర్పడిన విభేదాలే ప్రస్తుతం పరిస్థితులకు ప్రధాన కారణమని కొందరు ఆరోపిస్తున్నారు. మూసి కాలువను ఆనుకుని ఉన్న క్రాసింగ్ ప్లాట్ల విషయంలో కొందరి ప్రభావంతో కబ్జాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ ప్లాట్లపై మూడు అంతస్తుల భవనాలు నిర్మించి అద్దెలకు ఇచ్చి జీవనం సాగిస్తున్నారని, అధికారుల నోటీసులను కూడా పట్టించుకోవడం లేదని అంటున్నారు.సంక్షేమ సంఘం ఎన్నికల సమయంలో మాత్రమే కాలనీ ప్రజలు నాయకులకు గుర్తొస్తారని స్థానికులు విమర్శిస్తున్నారు. గతంలో జరిగినట్లే అధ్యక్షులు, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సమంజసమని కొందరు సూచిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటుకు నోటు సంస్కృతి పెరిగి సంక్షేమ సంఘం పదవులను దక్కించుకుంటున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.ఏది ఏమైనా సాయిబాబా కాలనీని ఈస్ట్, వెస్ట్‌గా విభజించే పరిస్థితులకు సంక్షేమ సంఘం ఎన్నికలలో ఏర్పడిన విభేదాలే ప్రధాన కారణమని కాలనీ ప్రజలు, నాయకులు పేర్కొంటున్నారు.

## ఇంధన ధరల పెంపుపై

## కేంద్ర ప్రభుత్వ వైఖరి దుర్మార్గం


- ధరల పెంపుతో ప్రజలపై తీవ్ర భారం
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.అజీమ్



**తలకొండపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** రోజురోజుకూ విచ్చలవిడిగా పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ ధరలపై రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సామాన్య,మధ్యతరగతి ప్రజల నడుం విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని ఆయన ఖండించారు.ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ..అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు అదుపులోనే ఉన్నప్పటికీ,కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజలపై మోయలేని భారం మోపుతోందని మండిపడ్డారు.ఇంధన ధరల పెరుగుదల వల్ల దేశంలో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగంపై తీవ్ర ప్రభావం,డీజిల్ ధరలు పెరగడం వల్ల ట్రాక్టర్ల అద్దెలు,సాగు ఖర్చులు విపరీతంగా పెరిగి రైతులు కోలుకోలేని పరిస్థితి దాపరిస్తుందన్నారు.రవాణా ఛార్జీలు పెరగడంతో మార్కెట్లో కూరగాయలు,నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని రజమెత్తారు.ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి,కేవలం కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే కేంద్రం పనిచేస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన పట్టుదలను వీడి,తక్షణమే పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని అజీమ్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సామాన్య ప్రజలు,రైతులతో కలిసి కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## బాలానగర్‌లో ఘోర ప్రమాదం

## : మ్యాన్‌హోల్‌లో దిగి దినసరి కూలి మృతి!



**బాలానగర్, మే 25 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పారిశ్రామికవాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డ్రైనేజీ క్లీనింగ్ కోసం మ్యాన్‌హోల్‌లోకి దిగిన ఓ దినసరి కార్మికుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్‌కు చెందిన వల్లపు నరసింహా (43) అనే వ్యక్తి బాలానగర్ లేబర్ అడ్డాలో దినసరి కూలీగా పనిచేస్తుంటాడు. అయితే, నిబంధనల ప్రకారం జీహెచ్ఎంసీ సిబ్బంది మినహా ఇతరులు ఎవరూ డ్రైనేజీలు క్లీన్ చేయడానికి వీల్లేదు. కానీ, 'వీర్ కెమి ఆగ్రోమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు చెందిన కాంట్రాక్టర్ బలవంతం చేయడంతో నరసింహ ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా మ్యాన్‌హోల్‌లోకి దిగాడు. లోపల ఉన్న విషవాయువులు, ఊబి కారణంగా నరసింహ క్షణాల్లో స్పృహ కోల్పోయాడు. గమనించిన స్థానికులు అతడిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఊపిరాడక నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కాంట్రాక్టర్, కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమకు అండగా ఉండాల్సిన వ్యక్తి దూరమయ్యాడంటూ నరసింహ భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# లెక్టరేట్లో మహిళల ఆరోగ్యానికి న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్

- పౌష్టికాహారం తీసుకుంటేనే మహిళలు ఆరోగ్యంగా ఉంటారు
- మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి





**ఇబ్రహీంపట్నం మే 25 ప్రజాజ్యోతి:** పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమార్ధవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు.

అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... మన శరీరం మన ప్రాణం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు.

మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ది దారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లుకు సంబందించిన ఆహార పదార్దాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జిఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, ఏఈడిడి అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతి కుమారి, 7 ప్రాజెక్టు ల సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మరియు డిడబ్ల్యుఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే శంకర్
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చలు



**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి):**కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నారన్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేరుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ ప్రాంత ప్రయోజనాలు సురక్షిత వ్యవహారాలపై ఉపముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. సిద్దాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 252, 278 మరియు 361 గల 330-34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని, ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఒక ఎకో టౌన్ ను ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నట్లు ప్రకటించారని మా నియోజకవర్గ ప్రజల దృష్టికి వివిధ వార్తా నివేదికల ద్వారా వచ్చిందనీ పై వార్తల కారణంగా, సిద్దాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు మరియు ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేయవచ్చనే తీవ్ర ఆందోళన మరియు భయాన్ని వ్యక్తం చేస్తున్నారనీ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తారన్న అంశం సరైనది కాదని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. ఇటువంటి కార్యకలాపాల వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తి, తద్వారా వ్యవసాయం, భూగర్భ జలాలు, స్థానిక నివాసితుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈకో టౌన్ కు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్‌నే కొనసాగించాలని సిద్దాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. ఎందుకంటే, ఇండస్ట్రియల్ పార్క్ ప్రజలలో పర్యావరణ భయాలను కలిగించకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మరియు పారిశ్రామిక అభివృద్ధిని కల్పిస్తుంది. పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, సిద్దాపూర్ గ్రామంలో ఈకో టౌన్ ఏర్పాటు ప్రతిపాదనను దయచేసి పునఃపరిశీలించి, టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొదట అందరూ భావించినట్టు ఈ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ పార్క్ కు ప్రజలు సముచితంగా ఉన్నారని డంపింగ్ యార్డ్ మాత్రం ఎట్టి పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యే కరాకండిగా ఉపముఖ్యమంత్రికి తెలియజేసినట్లు తెలిపారు.


# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే శంకర్
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చలు





**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నారన్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేరుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ ప్రాంత ప్రయోజనాలు సురక్షిత వ్యవహారాలపై ఉపముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. సిద్దాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 252, 278 మరియు 361 గల 330-34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని, ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఒక ఎకో టౌన్ ను ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నట్లు ప్రకటించారని మా నియోజకవర్గ ప్రజల దృష్టికి వివిధ వార్తా నివేదికల ద్వారా వచ్చిందనీ పై వార్తల కారణంగా, సిద్దాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు మరియు ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేయవచ్చనే తీవ్ర ఆందోళన మరియు భయాన్ని వ్యక్తం చేస్తున్నారనీ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తారన్న అంశం సరైనది కాదని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. ఇటువంటి కార్యకలాపాల వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తి, తద్వారా వ్యవసాయం, భూగర్భ జలాలు, స్థానిక నివాసితుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈకో టౌన్ కు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్‌నే కొనసాగించాలని సిద్దాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. ఎందుకంటే, ఇండస్ట్రియల్ పార్క్ ప్రజలలో పర్యావరణ భయాలను కలిగించకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మరియు పారిశ్రామిక అభివృద్ధిని కల్పిస్తుంది. పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, సిద్దాపూర్ గ్రామంలో ఈకో టౌన్ ఏర్పాటు ప్రతిపాదనను దయచేసి పునఃపరిశీలించి, టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొదట అందరూ భావించినట్టు ఈ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ పార్క్ కు ప్రజలు సముచితంగా ఉన్నారని డంపింగ్ యార్డ్ మాత్రం ఎట్టి పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యే కరాకండిగా ఉపముఖ్యమంత్రికి తెలియజేసినట్లు తెలిపారు.


## యెన్కెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో

## పోషకాహారంపై అవగాహన కల్పించిన అంగన్‌వాడి టీచర్ అరుణ రెడ్డి

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువల ఆహార తయారీపై డెమో



**మొయినాబాద్ :మే 25(ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని యెన్కెపల్లి అంగన్‌వాడీ-1 కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం సమతుల ఆహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులను సమావేశపరిచి, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇంటి వద్ద ఎలా తయారు చేసుకోవాలో ప్రదర్శన ద్వారా వివరించారు. పిల్లల ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, జొన్నలు, సజ్జలు, పప్పులు, ఆకుకూరలు వంటి పదార్థాలతో తయారు చేసే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను చూపించారు. అలాగే కురుకురే, చిప్స్, మైదాతో తయారయ్యే పదార్థాలు వంటి జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిల్లల్లో ఆరోగ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు తమ ఇళ్ల వద్ద తయారు చేసిన పోషకాహార పదార్థాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ శ్రీలక్ష్మి హాజరై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ టీచర్లు అరుణ, జయశ్రీ, మంగతో పాటు గ్రామానికి చెందిన తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అత్యధిక పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి


- ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ
- గాండ్లగూడలో ఘనంగా మహిళా వారోత్సవాలు



**యాచారం, మే 25 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గాండ్లగూడలో మహిళా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ మాట్లాడారు. మహిళా సాధికారత సామాజిక భద్రత లక్ష్యంగా ఈ వారోత్సవాలు జరగనున్నాయని చెప్పారు. పోషణ, ఆరోగ్యం, అభివృద్ధి, మహిళా సాధికారతలో మహిళలను బలోపేతం చేయడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో అత్యధిక పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రంలో వంటలు వండడంలో పోటీలు నిర్వహించారు. స్థానికంగా లభించే పదార్థాలతో రుచులను తలపించే వంటకాలతో ఆహార పదార్థాలను సిద్ధం చేశారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఈశ్వర్, అంగన్వాడీ టీచర్లు శోభారాణి, సావిత్రి, అంజమ్మ, ఆయాలు సాలమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జల మండలి జనరల్ మేనేజర్ సంతోష్ ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్

నాచారంలో నీటి సమస్యలను పరిష్కరించాలని వినతి



**ఉప్ప ల్, మే25, ప్రజాజ్యోతి :** నాచారం డివిజన్ జలమండలి సమస్యలపై సోమవారం ప్రజావాణిలో జిఎం సంతోష్ కుమార్ తో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రధానంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో మంచినీటి పైప్లైన విషయమై కార్పోరేటర్ స్పెషల్ బడ్జెట్లో మంజూరైన 20 లక్షల రూపాయలు ఇప్పటికీ టెండర్లు కాకపోవడంపై ఆరా తీశారు. తక్షణమే 20 లక్షల రూపాయలు టెండర్ అయ్యేలా చూడాలని లేనిపక్షంలో ప్రత్యేకంగా శాంక్షన్ తీసుకురావాలని కోరడం జరిగింది. అలాగే భవాని నగర్ వీధి నెంబర్ ఐదు లో మిగిలిన డ్రైనేజీ పైప్లైన్లు తక్షణమే వేయించాలని దీనివల్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆగాయని తెలియజేయడమైనది. సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ పక్కనే ఉన్న డీజీఎంవేణుగోపాల్ తో మాట్లాడి తొందర్లోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సంఘం యాదగిరి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు

## వసతుల కల్పనలో అభివృద్ధికి మరింత ప్రాధాన్యత

- సర్పంచ్ బోడ కృష్ణ
- సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం




**యాచారం, మే 25 (ప్రజాజ్యోతి):** గ్రామంలో మౌలిక వసతుల కొరతను అధిగమించేలా గ్రామాభివృద్ధికి నిరంతరం ప్రాధాన్యతనిస్తున్నామని సర్పంచ్ బోడ కృష్ణ చెప్పారు. మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సర్పంచ్ సిసి రోడ్లు, డ్రైనేజీ పనుల్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలతో ప్రాధాన్యత ఇవ్వాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించవద్దన్నారు. గ్రామం మరింత అభివృద్ధి చెందడం కోసం అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రధానంగా రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం, మురికి నీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యమన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి అంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నవాడ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బాకారం జాగీర్ పంచాయతీ

నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు ఏర్పాటు

సర్పంచ్ వెంకటేష్ గౌడ్ సేవలను ప్రశంసించిన గ్రామస్తులు





**మొయినాబాద్ :మే 25(ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడతామని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. గ్రామంలో రెండు రోజులుగా నెలకొన్న నీటి సమస్యపై సమాచారం అందుకున్న వెంటనే ఆయన స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శ్రీరామ్ రెడ్డి కాలనీలో నూతన బోరును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మరియు వార్డు సభ్యులు కలిసి నిర్వహించారు. గ్రామ ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించేలా బోరుకు మోటార్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో నీటి సమస్యను వేగంగా పరిష్కరించినందుకు గ్రామస్తులు సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాటలతో కాలయాపన చేయకుండా చేతలతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వారు స్పష్టం చేశారు.

# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే శంకర్
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చలు



**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నారన్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేరుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ ప్రాంత ప్రయోజనాలు సురక్షిత వ్యవహారాలపై ఉపముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. సిద్దాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 252, 278 మరియు 361 గల 330-34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని, ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఒక ఎకో టౌన్ ను ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నట్లు ప్రకటించారని మా నియోజకవర్గ ప్రజల దృష్టికి వివిధ వార్తా నివేదికల ద్వారా వచ్చిందనీ పై వార్తల కారణంగా, సిద్దాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు మరియు ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేయవచ్చనే తీవ్ర ఆందోళన మరియు భయాన్ని వ్యక్తం చేస్తున్నారనీ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తారన్న అంశం సరైనది కాదని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. ఇటువంటి కార్యకలాపాల వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తి, తద్వారా వ్యవసాయం, భూగర్భ జలాలు, స్థానిక నివాసితుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈకో టౌన్ కు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్‌నే కొనసాగించాలని సిద్దాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. ఎందుకంటే, ఇండస్ట్రియల్ పార్క్ ప్రజలలో పర్యావరణ భయాలను కలిగించకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మరియు పారిశ్రామిక అభివృద్ధిని కల్పిస్తుంది. పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, సిద్దాపూర్ గ్రామంలో ఈకో టౌన్ ఏర్పాటు ప్రతిపాదనను దయచేసి పునఃపరిశీలించి, టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొదట అందరూ భావించినట్టు ఈ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ పార్క్ కు ప్రజలు సముచితంగా ఉన్నారని డంపింగ్ యార్డ్ మాత్రం ఎట్టి పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యే కరాకండిగా ఉపముఖ్యమంత్రికి తెలియజేసినట్లు తెలిపారు.

# మతసామరస్యశీ తో పండగలు జరుపుకోవాలి: సైబరాబాద్ సీపీ డా ఎం రమేష్

- మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసిన సైబరాబాద్ సీపీ

**శేరిలింగంపల్లి,మే 25 (ప్రజాజ్యోతి):** శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ కోరారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ... ప్రజలంతా పండుగలను మతసామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మత పెద్దలు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నారని, ఎవరైనా గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పరిధిలోని వివిధ మత పెద్దలు పాల్గొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు లో వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు గత 45 రోజులుగా పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతోందని సీపీ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యాపించే ఫేక్ న్యూస్, పాత వీడియోలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద సమాచారం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి మాట్లాడుతూ... మత పెద్దలు చేసిన సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సామరస్యంతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పండుగ సమయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. శేరిలింగంపల్లి డీసీపీ సీ. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ... అందరి సహకారంతో పండుగలను చట్టపరంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తారని, సమాజంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు





పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో సహకరించాలని కోరారు.

కూకట్పల్లి డిసిపి రితిరాజ్ మాట్లాడుతూ... పీస్ కమిటీ సభ్యులు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాయకులుగా సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి అశాంతి పరిస్థితులు నెలకొనకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయంగా పనిచేస్తోందని తెలిపారు. సీఎంసీతో పాటు సంబంధిత శాఖల సహకారంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ పీస్ కమిటీ సమావేశంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సీ హెచ్. శ్రీనివాస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఎస్ బి డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి సైబరాబాద్ పరిధి లో స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, పలువురు హిందూ, ముస్లిం మత పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## చిలుకూరులో మహిళా వారోత్సవాల సందడి

- 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సంఘ స్థాయి సమాఖ్య సాధారణ సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మొయినాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గరుగు రాజు ముదిరాజ్



**మొయినాబాద్, మే 25 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా డ్వాక్రా మహిళలతో సంఘ స్థాయి సమాఖ్య సాధారణ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలు మరింత బలపడాలని, మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల ఐక్యతతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గరుగు రాజు ముదిరాజ్, కౌన్సిలర్లు సదువు శ్రీలత, గునుగుర్తి శిరీష, గౌర అనసూయ, పట్టణ పేదరిక నిర్మూలన సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అజీజ్‌నగర్‌లో డ్రగ్స్‌పై పోలీసుల ప్రత్యేక దృష్టి

నేర నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు




**మొయినాబాద్, మే 25 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో నేర నియంత్రణ, మాదక ద్రవ్యాల నివారణ మరియు డ్రగ్స్ వ్యతిరేక చర్యల్లో భాగంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మొయినాబాద్ సీ ఐ మల్లికార్జున రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకన్న, ఫ్యూచర్ సిటీ డాగ్ స్క్వాడ్ బృందం, ఈగల్ టీమ్ సిబ్బంది కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులకు గంజాయి, మాదక ద్రవ్యాలు మరియు ఇతర నిషేధిత పదార్థాల విక్రయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో సంచరిస్తున్నా లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## చిన్నమంగళారం అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబును కలిసిన గ్రామ నాయకులు

బ్రిడ్జ్, సీసీ రోడ్లు, ప్రధాన రహదారి పనులకు హామీ ఇచ్చిన మంత్రి



**మొయినాబాద్ :మే 25( ప్రజా జ్యోతి):** జిల్లా ఇంచార్జ్ మంత్రి గౌరవనీయులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో చిన్నమంగళారం గ్రామ నాయకులు కలిసి గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా చిన్నమంగళారం బ్రిడ్జ్ నిర్మాణం, గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటు, పొద్దటూరు-చిన్నమంగళారం రహదారి అభివృద్ధి వంటి ప్రధాన పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను శ్రద్ధగా విన్న మంత్రి శ్రీధర్ బాబు గారు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు బట్టు నిర్మల మహిపాల్, వల్లూరి రమేష్, గన్నేపాగ పాండు, మాజీ సర్పంచులు బాలమణి రాములు, వాసుదేవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. గోపాల్ రెడ్డి, అచ్చుతా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బిక్షపతి గౌడ్, విట్టల్, ప్రభాకర్, గోపాల్, రాజు, శివశంకర్, ప్రసాద్, అంజితో పాటు చిన్నమంగళారం, గోపులారం గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు



**వికారాబాద్ ప్రతినిధి, మే 25( ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరు అయిన అధికారులపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కఠినంగా స్పందించారు. విధులకు అనధికారికంగా హాజరు కాకపోవడంపై డీసీహెచ్ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ డి. ఆనంద్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్,108 కోఆర్డినేటర్ బి. రఘురాంలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించబడిందని కలెక్టర్ తెలిపారు. దీనికి గల కారణాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువులో వివరణ ఇవ్వకపోతే సస్పెన్షన్‌తో సహా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వివరణలో ఆలస్యం చేసినా తదుపరి నోటీసు లేకుండానే నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే విధుల పట్ల ఆసక్తి లేదని భావించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ నోటీసులో పేర్కొన్నారు.

## ఒక్కేసారి 8000 మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన

- మహిళా శక్తికి ప్రభుత్వం అండ
- సీఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మే 25( ప్రజా జ్యోతి):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి రాష్ట్ర పురోగతికి కీలకమని పేర్కొంటూ, ఒకేసారి 8000 స్వయం సహాయక మహిళా సంఘ భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ నిర్ణయం దేశంలోనే సంచలనాత్మకమని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తోందని, ఇందుకు రూ.10 వేల కోట్లను ఖర్చు చేశామని తెలిపారు. జూన్ 5న 553 కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. బ్యాంక్ లింకేజీ రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నామని, ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. మహిళా సంఘాలను కార్పొరేట్ స్థాయిలో నిలబెట్టే దిశగా 'మహిళా శక్తి సూపర్ బజార్లు' ఏర్పాటు చేయాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇక జిల్లా స్థాయిలో మహిళా వారోత్సవాలు ఈ నెల 30 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. జిల్లాలో 406 సంఘ భవనాలకు భూమిపూజ జరిగినట్లు వెల్లడించారు. మహిళా సంఘాల సహకారంతో బాల్య వివాహాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాలాల పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్‌లో ఘనంగా ముగిసిన వేసవి శిబిరం

విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు.. మెడల్స్

విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేసిన

మార్కెట్ కమిటీ చైర్మన్లు పట్లోళ్ల నర్సిములు, సురేందర్ రెడ్డి



**యాలాల్ మే 25 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన వేసవి శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది.శిబిరం ముగింపు కార్యక్రమంలో మండల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,విద్యాశాఖ అధికారులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మైపాల్ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,గ్రామ సర్పంచ్ శివయ్య, ఎంఈఓ శేరి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ శోభరాజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ, కేవలం 15 రోజుల వ్యవధిలో విద్యార్థులు రూపొందించిన వివిధ కళా ఆకృతులు, ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఆనందకర విషయమన్నారు.విద్యార్థుల ఉత్సాహం,క్రమశిక్షణ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఎంఈఓ శేరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,శిబిరంలో ప్రతిరోజూ ప్రత్యేక అంశాలపై శిక్షణ అందించామని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని పేర్కొంటూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్,బహుమతులు అందజేశారు.శిబిరం విజయవంతానికి సహకరించిన విశ్వనాథ్‌పూర్,యాలాల, అక్కంపల్లి,జుంటుపల్లి గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే 'బడిబాట' కార్యక్రమాన్ని కూడా ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ ద్వారా ఎమ్మెల్యేతో విద్యార్థులను ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులు శిబిరంలో నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకుని,వారి భవిష్యత్తు లక్ష్యాలపై ఆరా తీశారు. లక్ష్యసాధనకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అనిల్ కుమార్ సిద్రామేశ్వర్,కాట సంగమేశ్వర్, పీఆర్‌టీయూ,తపస్, యూటీఎఫ్ మండల బాధ్యులు, ఉపాధ్యాయులు,ఎంఆర్సీ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 11 మంది బైండవర్

- ఉప తాసిల్దార్ రుక్సానా బేగం



**బషీరాబాద్ మే 25 (ప్రజా జ్యోతి)** పలు గ్రామాల్లో గుట్టుచప్పుడుగా సారా, కళ్ళు అమ్ముకునే వారిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీసులు సోమవారం రోజు 11 మందిని డిప్యూటీ తాసిల్దార్ ఎదురుగా బైండోవర్ చేయడం జరిగింది. డిటి మాట్లాడుతూ ఇటువంటి గుట్టుచప్పుడుగా సారా కళ్ళు అమ్మితే లక్ష రూపాయలు జురుమాన విధిస్తానని హెచ్చరించారు. మరొక్కసారి ఇటువంటి పనులకు పాలు పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. 11 మంది వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మైల్వార్ తండా ఒక్కరు, కాశింపూర్ ఒకటి, కొత్తలాపూర్ తండా ముగ్గురు, నంద్యాల నాయక్ తండ ఇద్దరు, బషీరాబాద్ ఒకరు నవందగీ ఇద్దరు, జీవన్ గి ఇద్దరు. మొత్తం 11 మందిని బాయిలర్ చేయడం జరిగింది.

## వీఓఏలకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలి

- డా. మెతుకు ఆనంద్ డిమాండ్






**వికారాబాద్ ప్రతినిధి, మే 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పది రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నేత డా. మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. వీవోఏలతో తక్షణమే చర్చలు జరిపి, వారికి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన కోరారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు, వారి కనీస వేతనాన్ని పెంచాలని, జీతాలను వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయాలని సూచించారు. అదనంగా అనెక్సర్-5ను రద్దు చేసి, జీఓ 58లో సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ పనులను నిర్వహిస్తున్న వీవోఏలను ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ విభాగాల ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రజల సమస్యల కంటే రియల్ ఎస్టేట్ విషయాలపై ప్రభుత్వానికి ఎక్కువ శ్రద్ధ ఉందని ఆరోపించిన డా. ఆనంద్, ఉద్యోగులు కలిసికట్టుగా స్పందిస్తే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని వీవోఏల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, వారికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## రైతు సమస్యలపై కాంగ్రెస్--బీజేపీ నాటకం

- డా. మెతుకు ఆనంద్ విమర్శలు



**వికారాబాద్ ప్రతినిధి, మే 25(ప్రజా జ్యోతి):** రైతు సమస్యల విషయంలో కాంగ్రెస్,బీజేపీ రెండూ ఒకే తాటిపై ఉన్నాయని డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. "రైతు గోస -- బీజేపీ భరోసా" అంటూ కార్యక్రమాలు చేపడుతున్న బీజేపీ, రైతుల కష్టాలు ఇన్నాళ్లకు గుర్తుచేసుకోవడం ఆశ్చర్యకరమని అన్నారు. రైతులు ఎప్పటినుంచో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆలస్యంగా స్పందించడం "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు" ఉందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆరోపించారు. యూరియా సరఫరా విషయంలో రెండు పార్టీలూ రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బీజేపీ హామీ అమలు కాకపోగా, కష్టాలు మాత్రం పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ సహకారంతో ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలిపారు. ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలను పలుమార్లు పెంచి ప్రజలపై భారాన్ని మోపిన బాధ్యత కూడా ఈ రెండు పార్టీలదేనని విమర్శించారు. ఢిల్లీలో విభేదాలు ఉన్నట్లు కనిపించినా, స్థానిక స్థాయిలో కాంగ్రెస్--బీజేపీలు కలిసే పనిచేస్తున్నాయని "బండి భగీరథ్" అంశం ద్వారా స్పష్టమైందన్నారు. రైతులకు ఈ రెండు పార్టీలపై నమ్మకం లేకుండా పోయిందని, భరోసా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. పిఎసిఎస్ ఎన్నికలను నిర్వహించకుండా నామినేషన్ విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం కూడా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. మొత్తానికి, కాంగ్రెస్ గాని బీజేపీ గాని రైతులకు, తెలంగాణ ప్రజలకు మేలు చేయలేవని స్పష్టం అయిందని డా. మెతుకు ఆనంద్ తెలిపారు.

# రైతుల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు రాంచందర్ రావు
- కుల్కచర్ల మండల వ్యవసాయ కొనుగోలు కేంద్రంను సందర్శించిన బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రతినిధులు

**కుల్కచర్ల మండలం మే 25 (ప్రజా జ్యోతి):** రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నేడు కులక్చర్ల మండలం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ :- రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని నిలువునా దగా చేసింది అని. నేడు రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతన్నలు కొనుగోలు కేంద్రాల వద్ద వారాల తరబడి రాత్రి పగలు పడిగాపులు కాయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, కనీస ముందస్తు ప్రణాళిక లేకపోవడం మరియు సకాలంలో ధాన్యం సేకరించడంలో ఘోర వైఫల్యం కారణంగా.. నేడు తెలంగాణ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది అని ఆయన తెలిపారు క్షేత్రస్థాయిలో ఇంకా 75 శాతానికి పైగా వరి ధాన్యం కొనుగోలు జరగకుండా కళ్ళల్లోనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రాబోయే వారం రోజుల్లో వర్షాలు పడితే దర్శన ధాన్యాన్ని కొనడానికి అన్నదాతలు దళారులను ఆశ్రయి ంచి నష్టపోవాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని గజమెత్తారు అంతేకాకుండా కొనుగోలు కేంద్రంలో ఖర్చులు రైతుల నుండి వసూలు చేస్తున్నారని ఒక బస్తాకు నాలుగు కిలోల తరఫున వ్యక్తం చేశారు అలాగే రాష్ట్రంలో రైతుల పండించిన ధా న్యం చివరి గింజ కొనుగోలు వరకు బిజెపి తెలంగాణ రైతులకు అండగా ఉంటుంది తెలిపారు





ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభాపక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి శాసన మండలిపక్ష నేత ఏవిఎన్ రెడ్డి ఎంపీలు శ్రీమతి డీకే అరుణ ఈటల రాజేందర్ మాధవనేని రఘునందన్ రావు ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పైడి రాకేశ్ రెడ్డి డా. పాల్వయి హరీశ్ బాబు ధన్ పాల్ సూర్యా నారయణ గుప్త రామారావు పటేల్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య సి. అంజి రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కన్వీనర్ కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య బిజెపి జిల్లా నాయకులు, రైతులు పాల్గొంటున్నారు.


## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

-సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా

-డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించిన విశ్రాంత ఉద్యోగులు



**తాండూరు మే 25 ప్రజా జ్యోతి :-** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సాధన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాండూరు బస్ డిపో ముందు నిరాసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కు పలు డిమాండ్లు కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లంచడంతో పాటు పెన్షన్స్ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ఆర్ పీ ఎస్ 2017 నుంచి 2021 వరకు రావాల్సిన ఏరియర్స్ అందరికి వర్తింప చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సాధన కమిటీ తాండూరు డిపో నాయకులు ఎండి సాదిక్, కే నాగేష్,జి వీరన్న, శాంత్ కుమార్, తుకారం, ఆనంద్, సంజీవ్ కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి యజమానులు వాస్తవాలు తెలియజేయండి

- సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ, మిట్ట కోదూరు గ్రామ సర్పంచ్ పి మాణిక్యం



**పరిగి, మే 25 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని మిట్ట కోదూరు గ్రామంలో ఇన్యుమిరేటర్స్ డి చంద్రశేఖర్, ఏ కృష్ణయ్య ఎన్ నర్సింలు ఇండ్ల గణన సెన్సెస్ 2027 కార్యక్రమాన్ని సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ పర్యవేక్షించారు. మిట్ట కోదూరు గ్రామ సర్పంచ్ పి మాణిక్యం తో కలిసి మొదటి దశ ఇండ్ల గణన విషయంలో ఇంటి యజమానులు వాస్తవాలను కుటుంబంలో ఉన్న వసతులను సౌకర్యాలను నిజా నిజాలను తెలియజేయాలని, మిట్ట కోదూరు గ్రామ సర్పంచ్ పి మాణిక్యం గ్రామంలో ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు. తెలంగాణలో జనగణన మొదటి దశ ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు వివరాలు సేకరణ కార్యక్రమం ఈనెల 11వ తేదీన ప్రారంభమైనదని వచ్చే నెల 9వ తేదీతో ముగుస్తుందని సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ తెలియజేశారు తెలిపారు.

## ఐకేపీ వీవోఏల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి: గట్ట్యా నాయక్



**పరిగి, మే 25 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీవోఏలకు కనీస వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ డిమాండ్ చేశారు. పరిగి నియోజకవర్గంలో ఐకేపీ, వీవోఏలు చేపట్టిన రాజ్యాంగబద్ధ సమ్మెలో పాల్గొని ఆయన వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జేఏసీ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు కొనసాగుతున్న సమ్మె ఎనిమిదో రోజుకు చేరిందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వీవోఏలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని గట్ట్యా నాయక్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. పరిగిలోని ఎంపీడీఓ కార్యాలయం నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ వినతిపత్రం సమర్పించారు. వీవోఏల ప్రధాన డిమాండ్లలో కనీస వేతనం రూ.20 వేలకు పెంపు, హెచ్ఆర్ పాలసీ అమలు, సీనియర్ వీవోఏలను సీసీలుగా గుర్తింపు, రూ.20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించడం ఉన్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని వీవోఏల హక్కుల సాధన కోసం పెద్దఎత్తున ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ కార్యదర్శి భారత్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, నియోజకవర్గ స్థాయి ఐకేపీ వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం మహిళల భద్రత కోసం నిరంతరం పనిచేస్తుంది

- షీ టీం ఇంచార్జ్ నర్సింహులు



**దోమ మే 25 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూర్ శివారులో సోమవారం పరిగి సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి షీ టీం ఇంచార్జ్ నర్సింహులు హాజరై కార్మికులకు పలు ముఖ్యాంశాలపై అవగాహన కల్పించారు.మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, షీ టీం సేవలు, 100 డయల్,181 హెల్ప్‌లైన్,సీసీ కెమెరాల ప్రాధాన్యత, బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్,మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం మరియు సైబర్ నేరాలపై (1930 హెల్ప్‌లైన్) ప్రజలకు వివరించారు.షీ టీం మహిళల భద్రత కోసం నిరంతరం పనిచేస్తూ వేధింపులు,బాల్య వివాహాలు,మహిళలపై నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తోందని నర్సింహులు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను లేదా షీ టీంను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యురాలు సావిత్రి తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com